విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 8, నవంబరు 2024 | 8 పేజీలు

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీఐడి తనిఖీలు

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డు గదిని గురువారం సిఐడి అధికారులు తనిఖీ చేశారు. మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి ఈసీ, నకల్లు, ఆర్ హెచ్ లతో పాటు వివిధ రకాల రికార్డులను సిఐడి అధికారులు పరిశీలించారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, హార్డ్ డిస్కులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసుపై ఈ తనిఖీలు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. అయితే ఎలాంటి ఫైళ్లు, హార్డ్ డిస్క్ లను స్వాధీనం చేసుకోలేదని, కేవలం తనిఖీలు మాత్రమే చేస్తున్నామని సిఐడి అధికారులు స్పష్టం చేశారు.

మేయర్ వర్సెస్ ఎమ్మెల్యే..

ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కుర్చీపై రచ్చ

నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం రసాభాస

- ఎమ్మెల్యే మాధవి రెడ్డి, మేయర్ సురేష్ బాబుకు మధ్య వాగ్వివాదం
- సమావేశాన్ని బహిష్కరించి బాయ్ కాట్ చేసిన మేయర్ సురేష్ బాబు, వైసీపీ కార్పొరేటర్లు..
- కడప కార్పొరేషన్ వద్ద ఎమ్మెల్యే భారీగా టిడిపి కార్యకర్తలతో కార్పొరేషన్ కు వచ్చిన ఎమ్మెల్యే
- కౌన్సిల్ సమావేశంలోకి ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఎమ్మెల్యేకి మాత్రమే అనుమతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలిక సమావేశంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి వేదిక పైన మేయర్ సురేష్ బాబు కుర్చీ వేయించకుండా తనను అవమానించారంటూ సమావేశంలో నిలదీశా రు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కాదని మేయర్ అహంకారంతో కావాలనే తాను మాహిళననే చిన్న చూపుతో అవమానించారని దేనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం గురువారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ఇరుపక్షాలు ఒకరినొకరు కుర్చీలు కొరకు కుమ్ములాట తరహాలో కొనసాగింది. గత వైసిపి పరిపాలనలో ఒకే పార్టీకి చెందిన అప్పటి ఉపముఖ్యమంత్రి, కమలాపురం ఎమ్మెల్యే, మేయర్, కూర్చునేవారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశానికి మహిళా కార్పొరేటర్లు ఆహ్వానించి ఆమెకు శాలువాతో సత్కరించి గౌరవించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కడప నగరపాలక సంస్థ రెండవ సర్వసభ్య సమావేశంలో మేయర్ కుర్చీ మాత్రమే స్టేజి పైన ఉంచి ఎమ్మెల్సీ ఇద్దరు ఎమ్మెల్యేలు కుర్చీలు వరుస క్రమంలో పెట్టి సభ నిర్వహించే విధంగా ఏర్పాటు చేశారు.మహిళ అనే

-4లో

ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలి

కలికిరి, సంబేపల్లి మండలాలలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర - సంబేపల్లి : మండల పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలి. విధుల నిర్వహణలో నిర్లిప్తత, అలసత్వం పనికిరాదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలికిరి, సంబేపల్లె మండలాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేసి వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఇందులో భాగంగా కలికిరి సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయాలలో... పి జి ఆర్ ఎస్, అపార్ ఐడి జారీ, గృహ నిర్మాణ ప్రగతి, నవశకం పోర్టల్ లో బ్యాంక్ అకౌంట్ ఆధార్ లింకేజీ, స్కిల్ సెన్సస్ తదితరాలలో తాసిల్దార్, ఎంపీడీవో, మండల సర్వేయర్లు, వీఆర్వో, ఎంఈఓ, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, పరిష్కరించి నవి ఎన్ని, ఇంకను పరిష్కారం చేయాల్సినవి ఎన్ని, పెండింగ్ ఉండడానికి గల కారణాలు ఏమిటి, వాటిని ఎప్పటిలోగా పరిష్కరించాలి, తీసుకున్న చర్యలు తదితరాలపై తాసిల్దారు, వీఆర్వోలతో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రతి దరఖాస్తును వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలని తెలిపారు. అపార్ ఐడి ప్రగతి పై సమీక్షించారు. ఐడి క్రియేట్ చేయడంలో జాప్యం చేయరాదని చెప్పారు. వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ ప్రతి పాఠశాలను సందర్శించి, బర్త్ సర్టిఫికెట్లు లేనివారికి నా అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని, అనంతరం విద్యార్థుల ఆధార్ అప్డేషన్ కొరకు చర్యలు తీసుకోవాలని

-5లో

అర్హత ఉన్న ప్రతి వినియోగదారునికి..

3గ్యాస్ సిలెండర్లు ఉచితం

జాయింట్ కలెక్టర్ అధితి సింగ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దీపం పథకం-2 ద్వారా అర్హత ఉన్న ప్రతి వినియోగదారుని ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు అందించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు దీపం పథకం-2 పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 31వ తేదీ నుండి దీపం పథకం-2 రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం కింద సంవత్సరంలో అర్హత కలిగిన వినియోగదారునికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నిబంధనల మేరకు అక్టోబర్ 29వ తేదీ నుండి బుకింగ్ స్టార్ట్ చేయడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 31వ తేదీ నుండి గ్యాస్ సిలిండర్లను కూడా పంపిణీ చేయడం మొదలైంది అన్నారు. ఈ పథకంపై గతంలోనే పత్రికా మూలకంగా నిబంధనలను తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఇతర మాధ్యమాల ద్వారా కూడా తెలియజేయడం జరిగిందని అన్నారు. ఎవరికి ఎలాంటి అనుమానాలు లేకుండా పత్రికా మూలకంగా ప్రస్తుతం తెలియజేయడం

-4లో

సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక ప్రశాంత్ నగర్ లోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు కళాశాల విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఈ వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదని, రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్న వారిని కాపాడిన వారమవుతామని అంతే కాకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆపరేషనల్ మేనేజర్ మల్లికార్జున, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ భార్గవ్, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదులో హరియాదవ్ 32వ ర్యాంక్

విశాలాంధ్ర- సంబేపల్లి : సంబేపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సభ్యత్వాల నమోదు చేసే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న తెలుగుదేశం నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్హరి యాదవ్ రాష్ట్ర స్థాయిలో 32 వ ర్యాంక్ సాధించాడు. సంబేపల్లి మండలంలో నారాయణరెడ్డి గారిపల్లె గ్రామం ముదినేని వాండ్లపల్లెకు చెందిన హరియదవ్ ఇప్పటికే గ్రామంలో బూత్ ఇంచార్జి గా ఉంటూ మన టీడీపీ యాప్ లో టీడీపీ కార్యక్రమాలను ప్రచారం చేస్తూ గత నెలలో ప్రశంసాపత్రం కూడా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అందుకోన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెడుతున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి నియోజక వర్గంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నీయోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దుసుకెళ్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర- రామాపురం: మండలం లోనల్లగుట్టపల్లి పంచాయితీ సుధాకర్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం అంగన్వాడి కార్యకర్తలకు ట్రైనింగు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం రామాపురం మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు గురించి అలాగే ద్రవ జీవామృతం ఘనజీవామృతం బీజామృతం గురించి వాటి వల్ల కలిగే లాభాల గురించి వివరించారు.ద్రవ జీవామృతం. ఘనజీవామృతం. బీజామృతం ఏ విధంగా తయారు చేసుకోవాలని విషయాలు ట్రైనింగ్ లో ఆయన వివరించారు. పెరటి తోటలో వల్ల లాభాలు పిల్లల పోషక విలువలు గర్భిణీ స్త్రీలకు పోసుకు విలువల గురించి తెలియజేశారు. ద్రవజీవామృతం డెమో చేసి చూపించారు . ముఖ్యంగా ప్రతి గ్రామంలోని అంగనవాడి కేంద్రంలో 100 అడుగుల విస్తీర్ణంలో తోటలు వేసుకోవాలని సి డిపి ఓ పద్మావతి తెలిపారు. కూరగాయల వ్యవసాయంపై ఫీల్డ్ విజిట్ చేసి మోడల్స్ ను చూపించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట్రాంరెడ్డి, మాట్లా డుతూ పెరటితోటల వల్ల కలిగే లాభాలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూనిటీ ఇన్చార్జ్ సుధాకర్ రెడ్డి, ఉత్తమ మహిళా రైతుశ్రీదేవి, రాజగోపాల్. అంగన్వాడి సూపర్వైజర్లు పద్మజ. సుజాతరెడ్డి. హుసేనమ్మ. అంగన్వాడి వర్కర్లు. రైతులు.పాల్గొన్నారు.

ఆయుష్ వైద్యంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు

విశాలాంధ్ర- సిద్ధవటం : ఆయుష్ విభాగంలో ఆయుర్వేద సిద్ద, యునాని,హోమియో, న్యాచురోపతి,వైద్యం పట్ల వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లు ఆయుష్ వైద్యం తీసుకోవాలని ఆయుర్వేద వైద్య అధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్ విభాగంలో మందులు వాడినచో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి ఒక్కరూ ఆయుష్ వైద్యం తీసుకోవాలని తెలియజేశారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు చేరుకోవాలి

విజయభారతి హైస్కూల్ కరెస్పాండెంట్ డా. ఎన్.సేతు

విశాలాంధ్ర-మదనపల్లె: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు చేరుకోవాలని విజయభారతి హైస్కూల్ కరెస్పాండెంట్ డా. ఎన్.సేతు తెలిపారు. కురబలకోట మండలం అంగళ్లు సమీపంలో ని విశ్వం డిగ్రీ కళాశాలలో అరంభిక-2К24 కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సేతు మాట్లాడుతూ విద్యా ర్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు చేరాలని, సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలని, మంచి అలవా ట్లు పెంపొందిచుకోవాలని, నేటి యువతే రేపటి భారత దేశ అబివృద్ది దోహకులని చెప్పారు. బాగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. అనంతరం గేమ్స్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక లైవ్ కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి, మలిపెద్ది బయ్యారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీ. రఘు నాథరెడ్డి, విశ్వం సిబిసి స్కూల్ ప్రిన్సిపాల్ రోస్లిన్ ప్రియ, చంద్ర మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ కంటే నవరత్నాలు బెస్ట్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రాజంపేట : నవరత్నాల కంటే సూపర్ సిక్స్ బెస్ట్ అని కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం రాజంపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వై. యస్ జగన్మో హన్ రెడ్డి అన్ని రకాల వర్గాల వారికి నవరత్నాలు అందించారు అని ఆయన తెలిపారు.నవరత్నాల కంటే సూపర్ సిక్స్ బెస్ట్ అంటూ చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టారు అని ఆయన అన్నారు.ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారాన్నారు. ఆరు మాసాలు కావస్తున్న సూపర్ సిక్స్ అమలు చేయకుండా బోట్లు, లడ్లు అంటూ డైవర్ట్ పాలిటిక్స్ చేశారు చేస్తున్నారన్నారు.కేబినెట్ లో రాష్ట్రంలోని ప్రధాన సమస్యలపై చర్చించకుండా సోషల్ మీడియాపై కక్ష సాధిస్తున్నారు అని ఆయన మండి పడ్డారు. గతంలో టిడిపి సోషల్ మీడియా అప్పటి ముఖ్యమంత్రి జగన్ పై, ఆయన కుటుంబం పై ఎన్నో కామెంట్లు పెట్టారు కానీ గత ప్రభుత్వం ఇలాంటి ధోరణి అవలంబించలేదు అని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్సీపి సోషల్ మీడియా కార్యకర్తలను వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. అలాగే వైఎస్ఆర్ జిల్లా ఎస్పీని బదిలీ చేయడం చూస్తే ఎంతటి దుర్మార్గమైన పాలన కొనసాగు తుందో అర్థమవుతుంది అని అన్నారు. మేము కూడా సోషల్ మీడియా బాట పడతాం మమ్మల్ని సైతం జైల్లో పెట్టండి అని వామపక్షాలు సైతం రోడ్డుకు ఎక్కాయని ఆయన అన్నారు.వెంటనే అరెస్టులు అపకపోతే పోలీస్ స్టేషన్ ల ఎదుట ధర్నాలకు దిగుతాం అని ఆయన అన్నారు. రాయచోటి మాజీ శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలను సివిల్ డ్రస్సులలో తీసుకెళ్లి ఎక్కడ పెడుతున్నారో చెప్పడం లేదు అని తెలిపారు. పోలీసు అధికారుల ను సస్పెండ్, బదిలీలతో వారి నైతిక సైర్యాన్ని దెబ్బతీస్తున్నారన్నారు.ఎప్పుడో జరిగిన నీరు చెట్టుకు బిల్లులు చేసుకుంటున్న ప్రభుత్వం, ఉద్యోగు లకు జీతాల విషయంలో చిత్తశుద్ధి చూపకపోవడం బాధాకరం అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం అందలేదని విద్యార్థులు రోడ్డుపైకి వస్తున్నా రు అన్నారు.మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్లు, 18 ఏళ్లు దాటిన వారికి 1500 సూపర్ సిక్స్ లో చెప్పి అమలు చేయలేదన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాష్ట్రం లో ఎక్కడెక్కడో కేసులు పెడుతున్నారు. అన్నమయ్య జిల్లాలో గాలివీడు మండలానికి చెందిన హనుమంత రెడ్డి కుటుంబం హనుమంత్ రెడ్డి జాడ తెలియక ఆందోళన చెందుతుంది అని ఆయన అన్నారు.

వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే



విశాలాంధ్ర- **పెద్దమండ్యెం :** మండలంలో వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బరోసా కల్పిస్తు వెలిగల్లు బందమీద పల్లి సిద్దవరం పంచాయతీలలో ఉన్న వై ఎస్ ఆర్ పార్టీ కార్యకర్తలకు అభిమానులకు నేనున్నా అని గ్రామాలలో ఉన్న వారికి ఆప్యాయంగా పల్కరిస్తూ వారి యోగ చెమాల ను అడుగుతూ అందరిని పేరు పేరు నా పలకరిస్తూ గ్రామాల్లో గడప గడప కు తిరుగుతూ అధికార పార్టే వారు చేసే అరాచకాలను ఎదుర్కొంటున్న వారికి భరోసా కల్పిస్తూ గ్రామాలలో అందరిని పేరు పేరు నా పలకరిస్తూ గ్రామాల్లో గడప గడప కు తిరుగుతూ ఈ ప్రభుత్వంలోసుమారు ఆరు నెలలు అయినా యెవరికిఎన కనీసం ఒక రూపాయి సంచెమ ఫలాలు ఈ ప్రభుత్వంలో అందయ అని ఆయన పేర్కొన్నారు. రైతులుకు.పంటనష్టం జరిగిన వర్షాలు లేకున్నా రైతు భరోసా వేయలేదని ఆయన తెలిపారు ఎన్నికలపుడు ప్రగల్బాలు పలికి సూపర్.సిక్స్ అని చెప్పి కనీసం ఒక రూపాయి కూడా ప్రజకు చేరలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రతినెల ఏదో ఒక పథకం ద్వారా ప్రభుత్వం డిబిటి పద్దతిలో వారి స్వంత బ్యాంకు కతలకు డబ్బులను జమ చేశామని ఆయన తెలిపారు. కనీసం రైట్కుతు లు పంటలు నష్ట పోయామని చెప్పు తున్న కరువున ఉన్నామన్న కరువు మండలం ప్రకటించ్హ కుంద కళాయాపణ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి రమేష్ మందల అద్యచుదు చాను. సర్పంచలు బయ్యారెడ్డి సంబరెడ్డి రెడ్డప్పరెడ్డి చంద్రారెడ్డి విశ్వనాథ్ రెడ్డి ఎంపిటిసి లు కార్యకర్తలు నిరంజన్ రెడ్డి సేశాద్రి రెడ్డి సుబ్బరామి రెడ్డి వెలిగల్లు రమణ రెడ్డి కేశవ చంద్ర.మరియు కార్యక్తలు ప్రజలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభ

విశాలాంధ్ర- రామాపురం: గ్రామంలో ఇటీవల జరిగిన రీ సర్వే తో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ కృపావతి అన్నారు. మండలంలోని బండ పల్లి గ్రామంలో రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యలపరిష్కారానికి బుధవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిట్లూరు గ్రామంలో ఇటీవలి కాలంలో ఎకరాలు ఈ సర్వే 7448-94 చేయడం జరిగిందని అన్నారు. ఈ రీసర్వే వల్ల గ్రామ ప్రజలకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మండల సర్వేయర్ మధుసూదన్ రెడ్డి. వీఆర్వో స్థానిక నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం చేయడం సంతోషం: ఏపీయూడబ్ల్యూజె

విశాలాంధ్ర-వేంపల్లి: అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తోందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి శివకేశవరెడ్డి రెడ్డి అన్నారు. తండ్రి బండపల్లె పుల్లారెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా ఆయన రాజీవ్ నగర్ కాలనీలోని మదర్ తెరిసా అనాథ వృద్ధాశ్రమంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం తో పాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాకుడు వెంకటసుబ్బయ్య, బండపల్లి చెన్నకేశవరెడ్డి, మారుతి ప్రసాద్, వెమయ్య తోపాటు మన స్నేహితులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లి: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ ఎస్. రామ మునిరెడ్డి పేర్కొన్నా రు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి అన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని కోరారు. దీంతో పార్టీ పటిష్టతతో పాటు కార్యకర్తలకు ప్రయో జనం కలుగుతుందన్నారు. కార్యకర్తల కు సభ్యత్వ నమోదు కొండంత అండగా నిలు స్తుందని, వీరి సంక్షేమం టిడిపితోనే సాధ్య మని చెప్పారు. ప్రమాద భీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా టిడిపిలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఉండడం గర్వకారణమన్నారు.

జెఎన్‌టియు యూనివర్సిటీ క్రికెట్ టీంకు ఎంపికైన మిట్స్ విద్యార్థి

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ మూడవ సంవత్సరము – ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న రౌతు మౌర్యా జె.యెన్.టి.యు యూనివర్సిటీ క్రికెట్ టీం కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఎంపికలు గూడూరు లోని ఆదిశంకర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జరిగినట్లు, ప్రతిభ కనపరచిన రౌతు మౌర్యా లు యూనివర్సిటీ క్రికెట్ టీం కు ఎంపిక అయినట్లు ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్ధిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

మిల్లర్లో ఇరుక్కుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర–గాలివీడు: పొలం పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు మిల్లర్లో ఇరుక్కుని తలారి హరినాథ (33) మృతి చెందిన విషాద సంఘటన గాలివీడులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు అరవీటి వాండ్లపల్లెకు చెందిన బుడ్డా రామచంద్ర కుమారుడు బుడ్డా సోమశేఖర్ తన పొలంలో దుక్కులు చేయడానికి చిలకలూరిపేటకు చెందిన తలారి ఆదినారాయణ కుమారుడు తలారి హరినాధను పిలుచుకున్నాడు.బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో సోమ శేఖర్ తన ట్రాక్టర్ కు మిల్లర్ పెట్టి పొలం దున్నసాగాడు. అయితే ట్రాక్టర్ కు మిల్లర్ అమర్చి దున్నడంలో అనుభవం లేకపోవడం, అజాగ్రత్త కారణంగా మిల్లర్ని రివర్స్ చేస్తున్న సమయంలో గమనించకుండా రావడంతో హరినాథ మిల్లర్లో ఇరుక్కుని అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు.జరిగిన సంఘటనపై ఏఎస్ఐ అంజిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఉమ్మడి వనరులు అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని పలుగు రాళ్లపల్లె పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను, అభివృద్ధికి సహకరించాలని బ్రహ్మంగారి మఠం తాహశీల్దార్ దామోదర్ రెడ్డికి ఉమ్మడి వనరులు అభివృద్ధి సమితి క్లస్టర్ అధికారి లావణ్య జిల్లా ఎర్రపల్లి రవి, మరో కొంతమంది కమిటీ సభ్యులతో కలిసి తాహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు, కుంటలు వనరులను కొంతమంది కబ్జాకు పాల్పడుతున్నారని వాటి ని అరికట్టి పచ్చదనాన్ని పెంపొందించేందు కు నీటి వనరులను, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అధికారులు సహకరించాలని ప్రజలు కూడా సహకరిస్తున్నారని కోరుకుంటున్నా మ న్నారు. వీఆర్వోచ సర్వేయర్‌కు కూడా వినతిపత్రాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుల్లయ్య, ఓబులేష్, బయన్న, భారతి, హృదయనాథ్, పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణం నగరిగుట్టకి చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య, వ్యాపార వేత్త ఉదయ్ కాంత్ రెడ్డిల కుమార్తె లింగాల సంవేద రెడ్డి స్నేహితఅమతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన భవన నిర్మాణానికి రూ.5 వేలు విరాళం అందించారు. సుకన్య, ఉదయ్‌కాంత్‌రెడ్డి దంపతుల కుమార్తె సంవేదరెడ్డి నామకరణం సందర్భంగా ఆ మేరకు రూ.5వేల మొత్తాన్ని సేవా సమితి అధ్యక్షుడు రాజుకు అందజేశారు. అనంతరం చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ భవన నిర్మాణంలో ముస్ముందు మరింత సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆ మేరకు వారు హామీనిచ్చినట్లు రాజు తెలిపారు. కార్యక్రమంలో చిన్నారి సంవేద అబ్బా జేజి సులోచన, ప్రసాద్ రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు సురేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభం

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలం లోని గ్రామాలలో అభివృద్ధి పనుల కొరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు గ్రామ పంచాయ తీలలో గ్రామాల అభివృద్ధి కొరకు బ్రహ్మంగారి మఠం మండలానికి రెండు కోట్ల 97 లక్షల రూపాయలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని అందులో భాగంగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల గ్రామాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రేకులకుంట పంచాయతీకి బాదాయపల్లె చీకటివారిపల్లె సీసీ రోడ్ల పనులకు ఒక కోటి 25 లక్షల రూపాయలు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి, సుబ్బారెడ్డి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించా రు. ఈ కార్యక్రమానికి మాజీ మండలాధ్యక్షుడు మలేపాటి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వెంకటేష్ నాయుడు ప్రతాప్ నాయుడు, ఓబయ్య గంగి నాయుడు, అదేవిధంగా నరసన్న పల్లె గ్రామంలో సిసి రోడ్లను పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. సిసి రోడ్డుకు ఐదు లక్షల రూపాయలను నిధులు కేటాయించారు. బ్రహ్మంగారి మఠం మండలానికి మొత్తం రెండు కోట్ల 97 లక్షల రూపాయలను నిధులు పనులను ప్రారంభమవుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఒ, హరికృష్ణ, ఈసీ జగన్మోహన్ రెడ్డి వారి సిబ్బంది, తెలుగుదేశం పార్టీ పల్లెటూరి సాంబ శివారెడ్డి, పూజ శివ యాదవ్, సుధాకర్ యాదవ్, నాగయ్యయాదవ్, సురేంద్ర, దేవరకొండ సురేంద్ర, నాగార్జున, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నానాటికీ తీసికట్టుగా ఆర్టీసీ పని తీరు

విశాలాంధ్ర–వేంపల్లి: ఆర్టీసీ పనితీరు నానాటికీ తీసికట్టు నాగభట్లు అన్న చందంగా ఉందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు ఆర్టీసీ సంస్థకు ఎమ్‌డి లేదన్నారు. వైకాపా,టిడిపి కూటమి పార్టీల పాలనలో ప్రజా రవాణా రోజు రోజుకూ ప్రజలకు దూరమవుతోందన్నారు. రోజువారీగా తిరిగే కిలోమీటర్ల దూరం గడచిన 6 ఏళ్లలో 45 లక్షల కిలోమీటర్ల నుంచి 38 లక్షల కిలోమీటర్లకు తగ్గింది..అనగా 7 లక్షల కిలోమీటర్లు తగ్గిందని తెలిపారు. బస్సుల సంఖ్య విభజన నాటికి 12,250కాగా,నేడు అద్దె బస్సులతో సహా 10,000 ల బస్సులే వున్నాయి. అనగా 2250 బస్సులు తగ్గాయని పేర్కొన్నారు. సిబ్బంది విభజన నాటికి 62000 కాగా నేడు 47,500.అనగా 14,500 మంది తగ్గారు. సరాసరి రోజుకు ఒక్కొక్క బస్సు గతం లో 375 కిలోమీటర్లు తిరిగేది.ప్రస్తుతం 365 కిలోమీటర్లు మాత్రమే. నడుస్తున్నాయన్నారు. 10,000 బస్సులు,47,500 మంది సిబ్బంది వున్న పెద్ద సంస్థకు గత 5 నెలలుగా రెగ్యులర్ ఎండీలేకపోవడం శోచనీయమన్నారు. రెగ్యులర్ ఎండీని వెంటనే నియమించాలి. .బస్సుల సంఖ్య పెంచాలి..సిబ్బంది సంఖ్య పెంచాలి..మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

గుడిసవాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర– బద్వేలు : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటు వంటి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ. ఇల్లు లేని నిరుపేదలు కొన్ని సంవత్సరాలుగా మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి అని అధికారుల చుట్టూ తిరిగి పట్టించుకోకపోగా సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి గత పది నెలలుగా అక్కడే కాపురం ఉంటున్న మౌలిక సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని. వారు వారుగా ఏర్పాటు చేసుకుంటే వారి మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టి కరెంటు లేకుండా చిమ్మ చీకటిలో పేద ప్రజలను పెట్టడం త్రాగడానికి మంచినీరు లేకుండా చేయడం ఎమ్మార్వో కీ తగదని అన్నారు రాజ్యాంగ హక్కు ప్రకారం మనిషి బ్రతికే హక్కును ఎమ్మార్వో కాలరాస్తున్నారని ఇందుకు నిదర్శనం అన్నారు అధికార పార్టీ నాయకులకు తొత్తుగా మారి పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాద న్నారు పేదల జోలికి వస్తే కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని పేద ప్రజల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని అన్నారు. కోట్లాది రూపాయల విలువైన స్థలాలు కబ్జా అయినపుటికీ పేదల గుడిసెలు జోలికి పోవడం పేదల మీద ఉక్కు పాదం మోపడం సరైంది కాదని పేద ప్రజల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంతటి పోరాటాని కైనా తెగబడుతుందని మరోమారు పేదల జోలికి వస్తే సహించబోమని అన్నారు. పేద ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేస్తున్న బద్వేల్ ఎమ్మార్వో పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ఎమ్మార్వో అవినీతిపైన జిల్లా కలెక్టర్ నీ కలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య ఇమ్మానియేల్. పట్టణ నాయకులు నాగ సుబ్బయ్య. సుబ్బారెడ్డి. మధు. నరసయ్య. ఏఐవైఎఫ్ నాయకులు మల్లేష్,నవీన్. గుడిసె వాసులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన శ్రీనివాసరాజు

విశాలాంధ్ర –రాజంపేట : రాజంపేట పట్టణంలో గల బాలికల ఉన్నత పాఠశా లను గురువారం రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు సందర్శించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ఏర్పాట్లను పర్యవేక్షించి స్వయంగా ఆహార నాణ్యతను పరిశీలించరు. బాలికల చదువులు వారి భద్రతమీద ప్రధాన ఉపాధ్యాయురాలిని అడిగి ఆయన తెలుసుకున్నరు. పాఠశాల ప్రాంగ ణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను వాటి ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించరు. పాఠశాల ప్రాంగణం లో వున్న త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా వుంచాలని బాలికల విషయంలో అశ్రద్ధ చేయకూడదని ఉపాధ్యా యులకు ఆయన సూచించరు.ఈ కార్యక్ర మంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు రమణయ్య, వరప్రసాద్, రాధమ్మ, ఆదిలక్ష్మి, లక్ష్మమ్మ మరియు కడి మెళ్ల శ్రీనివాస రాజు,మండల జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు , మామిళ్ల రవి, చిట్టె బాస్కర్, శంకర్ రాజు, నారదాసు రామచంద్ర, మౌల, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర–కడప : జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు "క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం" అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ నందు 18 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీ, పురుషులకు మూడు రకాల నోరు, రొమ్ము ,గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ కు సంబంధించి పరీక్షలు 14వ తేదీ నుండి ఉచితముగా ఇంటింటికి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని ఈ స్క్రీనింగ్ పరీక్షల వలన క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని ఐటిఐ సర్కిల్ వరకు ప్రజలకు ర్యాలీ నందు స్లోగన్స్ ద్వారా అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ శశి భూషణం డిపిఎంవో, డాక్టర్ రవి డి ఎల్ ఏ టి ఓ, డాక్టర్ సునీత డిబి సి ఓ, డాక్టర్ బాల ఆంజనేయులు ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, డాక్టర్ఉబేదుల్లా అర్బన్ నోడల్ ఆఫీసర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు ,ఆశలు పాల్గొనడం జరిగినది.

ఎపివిబిఐఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

విశాలాంధ్ర–మదనపల్లె: స్థానిక దేశాయ్ పంక్షన్ హాల్ నందు ఈ నెల 17వ తేదీన ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ చర్చ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీవీఐఎస్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ గోవిందు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీ పునరుద్ధ రణ కోసం మోస పోయిన వాల్మీకి జాతి కోసం రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ చర్చ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు విక్రమ్ నాయుడు, ప్రధాన కార్యదర్శి బోయ క్రాంతి నాయుడు, ఆర్గ నైజింగ్ సెక్రెటరీ జక్కుల శ్రీని వాస్ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్క వాల్మీకి విచ్చేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాల ని కోరారు. అలాగే ఈ నెల 11 జరిగే అసెంబ్లీ సమా వేశంలో బోయ కులస్తుల ఎమ్మెల్యేలు అసెంబ్లీలో బోయ ల సమస్యలపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మన పల్లి లక్ష్మన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తూరు చిన రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి కోటికి శేఖర , జిల్లా కార్యదర్శి మేకల లక్ష్మి నారాయణ, మదనపల్లి.టౌన్ ప్రెసిడెంట్ బొర్రా లక్ష్మీపతి, కోళ్ల బైలు గ్రామ కమిటీ సభ్యులు ,బాలే రవీం ద్ర, మేకల నాగరాజ, మేకల ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు - సీఐ, ఎస్ఐ

విశాలాంధ్ర– పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలోని తోపుడుబండ్ల వర్కర్ యూనియన్, (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) చొరవతో మీటింగ్ పోలీస్ స్టేషన్లో గురు వారం ఉదయం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ సూచనలు అతిక్రమిం చవద్దని, అతిగా మైకులు పెట్టవద్దని, వ్యాపారస్తులు ఒకే ప్రాంతం లో తోపుడు బండి ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకోవాలని, ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉన్నందున రోడ్డుపైన తోపుడు బండ్లు అటు ఇటు తిప్పవద్దని పోరుమామిళ్ల పోలీసు వారు కార్మికులకు వివరించడం జరిగింది. పోరు మామిళ్ల పోలీసు వారి సౌజన్యంతో తోపుడుబండ్ల వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) తోపుడుబండ్ల మండల కమిటీ సహకారంతో కార్మికులకు ఐడెంటి కార్డులు ఏర్పాటు చేసుకొని, సిఐ,ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పేరయ్య, సఫా, తోపుడు బండ్ల నాయకులు మహమ్మద్ రఫీ, ఆంజనేయులు, మహబూ బ్బాషా, సుబ్రహ్మణ్యం, మస్తాన్, రఫీ, మహ మ్మద్, గౌస్, వల్లి, శ్రీనివాసులు, సయ్యద్, హుస్సేన్, పొట్టి మహబూబ్ భాష, నారాయ ణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

కోడి పందెం రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధిలోని చిన్నగొల్ల పల్లి పంచాయతీ కొత్తకుంట హరిజనవాడ సమీపంలోని అటవీ ప్రాంతంలో కోడిపందెం నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎస్సై ముత్యాల శ్రీనివాసులతోపాటు సిబ్బంది స్థావరం పై దాడి చేసి ఇద్దరు కోడిపందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోళ్ల తోపాటు 3260 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బీడీ నాయక్,రాఘవ రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

దేశానికి దిశదశ చూపిన పార్టీ కాంగ్రెస్

విశాలాంధ్ర– మదనపల్లె:- దేశానికి దిశ దశ చూపే దిక్సూచి అని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. గురువారం విజయ వాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జిల్లాల వారీగా పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మదనపల్లి నుండి షేక్ రెడ్డీ సాహెబ్ తో పాటు జిల్లా, నియోజకవర్గ నేతలు తమ అభిప్రా యాలను షర్మిల ముందు ఏ కరువు పెట్టారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాలకు వైఎస్.షర్మిల పూనుకున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసు కోవాల్సిన చర్యలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలుంటే తన స్వీయ పర్యవేక్షణలో పరిష్కరించుకుందామని నాయకులకు షర్మిల భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మదనపల్లె కాంగ్రెస్ నేత షేక్ రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలహీన పడడానికి వైఎస్ రాజశేఖరరెడ్డి లేకపోవడమేనన్నారు. రాష్ట్రంలో రెండుమార్లు వరుస గా కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ అంటేనే వైఎస్ఆర్ అనేలా కీర్తించ బడ్డారని కొనియాడారు. గత పదేళ్లుగా గడ్డు పరిస్థితులు ఎదుర్కొం టున్న ఏపీ కాంగ్రెస్ కు వైఎస్ షర్మిల జవసత్వాలు నింపుతు న్నారని రెడ్డీ సాహెబ్ కొనియాడారు. కార్యకర్తల మనసెరిగిన వైఎస్ఆర్ బిడ్డగా అన్ని స్థాయిల్లో సమస్యల పరిష్కారం ఆమెకు తెలుసన్నారు. పీసీసీ బాధ్యతలు చేపట్టి ఏడాది కూడా కాకపోవడం మధ్యలో ఎన్నికలు రావడంతో నాయకులు, కార్యకర్తలను ప్రత్యేకంగా కలవలేక పోయినా నేడు సమీక్షా సమావేశాలకు శ్రీకారం చుట్టి తక్షణ చర్యలు గైకొంటున్నారని ప్రసంశలు గుప్పించారు. ఈవిఎం ఎన్నికలను రద్దు చేసి తిరిగి బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు జరిగేలా ఉద్యమించాలని పీసీసీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్, మహమ్మద్, రామకృష్ణా రెడ్డి, పవన్ ఉన్నారు.

3 గ్యాస్ సిలీండర్లు ఉచితం

(మొదటి పేజీ తరువాయి) జరుగు తుందని అన్నారు. సదరు మూడు గ్యాస్ సిలిం డర్లను అర్హత వినియోగదారు లకు మూడు బ్లాకులుగా చేసి పంపిణీ చేయడం జరుగుతుం దని అన్నారు. ఏప్రిల్ నుండి జూలై మాసం వరకు ఒక బ్లాకు గా, ఆగస్టు మాసం నుండి నవంబర్ మాసమునకు మరో బ్లాక్ ఉందని, అలాగే డిసెంబర్ మాసం నుండి 2025 మార్చి వరకు బ్లాక్ ఉందని చెప్పారు. ప్రస్తుతం ఇది మొదటి బుకింగ్ కావడం వల్ల అక్టోబర్ 31 నుండి 31 మార్చ్ 2025 వరకు ఫస్ట్ బ్లాకు బుకింగ్ అవుతాయన్నారు. అక్టోబర్ 31 నుండి 2025 మార్చి వరకు ఎప్పుడు బుక్ చేసినా ఫస్ట్ బ్లాక్ కు సంబంధించి గ్యాస్ సిలిండర్ రావడం జరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని గతంలో కూడా తెలియజేయడం జరిగిందని, బ్లాక్ కు సంబంధించి ఎప్పుడు బుక్ చేసిన గ్యాస్ సిలిండర్ అందుతుందన్నారు. కొంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసినను గ్యాస్ సబ్సిడీ అమౌంట్ ఖాతాలలో జమ కాని పరిస్థితి ఉంటే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వారు వెంటనే దానికి పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. అలాంటి కేసులలో ఆధార్ నెంబరు తప్పు ఇవ్వడం, ఇనాక్టివ్ బ్యాంకు ఖాతా నంబరు ఇవ్వడం, అలాంటి కేసులు ఉంటే వెంటనే గ్యాస్ ఏజెన్సీ దగ్గర గాని, 1967 టోల్ ఫ్రీ ఫోన్ చేసి తెలపాలని, లేదా జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో గాని, సంబంధిత సచివాలయాలలో గాని తెలియజేస్తే వారు వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.

రూ.75కోట్లతో రోళ్ళమడుగు

మంచినీటి పథకానికి ప్రతిపాదనలు

మండల సర్వసభ్య సమావేశంలో సుగవాసి

విశాలాంధ్ర– సుండుపల్లె : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని మండల ఎంపీపీ మూడే రాజమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగువాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మండల ప్రజలు తాగునీటి సమస్య అధికంగా ఉండడంతో అధికారులను అడిగి తెలుసుకున్నారు కొంతమేర పనులు పూర్తయ్యాయని మరో 75 కోట్లు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తే రోడ్లమడుగు మంచినీటి పథకం ద్వారా మండల ప్రజలకు తాగునీరు ఇబ్బందులు ఉండవన్నారు. అర్ధాంతరంగా ఆగిన సుండుపల్లి రాయచోటి రెండు వరుసల రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని పాత్రికేయులు సూచించడంతో దానికి ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పనులు ప్రారంభించే దిశగా చూస్తామన్నారు, మండల కేంద్రంలో ప్రధాన సమస్యగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం ఉందని తెలపడంతో గతంలో జనాభా తక్కువ అరకులుగా డ్రైనేజీ ఉన్న ప్రధాన రహదారి అండర్ డ్రైనేజీ లేకపోవడంతో చివర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుండడంతో మండల గ్రాండ్ తో గాని లేక జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రత్యేక నిధులు తెప్పించి డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అలాగే గత కొన్ని ఏళ్లగా ప్రభుత్వ తాసిల్దార్ కార్యాలయం పద్య భవనంలో ఉంటుందని రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని ప్రజలకు సౌకర్య వంతంగా ఉండేలా తెలుగు దేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. దిగువ మాదిగపల్లెలో సిమెంటు లేక అర్ధాంతరంగా అంగనవాడి కేంద్రం ఆగిందని తెలపడంతో దానికి సమాధానంగా ఎంఈఓ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ గతంలో నాడు నేడులో ప్రభుత్వమే సిమెంట్ అందజేసేదని 24 అంగన్వాడీలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు కూడా ఆగాయన్నారు. అనంతరం ఉద్యానవన శాఖ అధికారి మట్లాడుతూ ఉద్యాన వన శాఖలో రైతులకు అనేక సబ్సిడీలు ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు మండల వ్యాప్తంగా పదివేల హెక్టార్ల మామిడి సాగులో ఉందని, మామిడి చెట్లకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరిస్తున్న ట్లు తెలిపారు, టమాటా రైతులకు సబ్సిడీ అందుబాటులో ఉందని టమోటో రైతులు ఎకరాకు 1600 చెల్లించి క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకుంటే పంట నష్టం జరిగినప్పుడు 32వేలు ప్రభుత్వం నుండి అందుతాయి అన్నారు,మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మండల నివేదికను ప్రసంగించారు,ఈ కార్యక్రమలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు యర్రపురెడ్డి శివరామిరెడ్డి చప్పిడి రమేష్ నాయుడు,అధికారులు,ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

మేయర్ వర్సస్ ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి) చూడ కుండా అవమానించారంటూ ఎమ్మెల్యే మాధవి రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆమె అక్కడే నించుని మీడి యాతో మాట్లాడుతూ గతంలో నగరపాలక సంస్థలో ఎంతో అవినీతి అక్రమాలు జరిగా యి అంటూ వీటిని ప్రశ్నిస్తానని తెలిసి ఇలా చేశారంటూ కడప నగరపాలక సంస్థలో ఎక్కడెక్కడ ఎంత అవినీతి అక్రమాలు జరిగాయో నా దగ్గర లెక్కలు ఉందాయి అంటూ మేయర్ పై విరుచుకు పడ్డారు. మహిళలని చూడకుండా నా కుర్చీ తీసేశా రంటూ మీరు ఇచ్చే కుర్చీ చిన్నది ప్రజలు మీ కన్నా పెద్ద కుర్చీ ఇచ్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి 9 సంవత్సరాల పరిపాలనలో సమావేశ మందిరం నందు ఆటో కుర్చీ ఇతో కుర్చీ వేసుకుని పరిపా లన చేశారే తెలుగుదేశం ఎమ్మెల్యే మహిళా ఎమ్మెల్యే అని కుర్చీ లేకుండా చేస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్కరి ని వదిలిపెట్టను అవినీతి తిమింగలా లను బయటికిడుస్తానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాలు ఏలిన ఈ పెద్ద మనిషి ఔట్ ఫోర్సింగ్ ద్వారా సొంత కారు పై డబ్బులు డ్రా చేశారంటూ ఆవేదన వ్య క్తం చేశారు. మే సురేష్ బాబు ఎంత చెప్పి నా వినకపోయేసరికి మేయర్ కార్పొరే టర్లతో సహా సభ నుండి సమావేశా న్ని బహిష్కరించి బాయికాట్ చేశారు.

భారీగా పోలీసు బందోబస్తు: కౌన్సిల్ సమావేశానికి తెలుగుదేశం నాయకులు వచ్చి కూర్చుంటున్నారని వారి నుండి భయంగా ఉందని వైసీపీ కౌన్సిలర్లు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ నే పద్యంలో కడప ఎస్పీ కౌన్సిల్ సమావేశం జరుగుతు న్న ప్రాంతంలో మూడించల భద్రత ఏర్పా టు చేశారు ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలిం చి ఐడి కార్డు ఉంటేనే ప్రవేశం కల్పిస్తున్నా రు. దీంతో అక్కడ ఏం జరుగుతుందోనని ఎప్పుడు లేని విధంగా సమావేశంలో ఏమి జరగకపోయినా ఇలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం కార్పొరేషన్ కార్యాల యంలో ఏం జరుగుతుందో అని ప్రజలు అనుకుంటున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కెఎస్ఆర్ఎం విద్యార్థిని

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ 2024 వైఎస్ఆర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ మెన్ అండ్ ఉమెన్ సీనియర్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నవంబర్ 8,9,10 వ తేదీలలో కర్నూలు జిల్లాలోని నంద్యాలలో జరిగే పోటీలకు కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కాలేజీలో 3 వ సంవత్సరం ఈ సీ ఈ చదువుతున్న రేనాటి భార్గవి పోటీలకు ఎంపిక అయ్యారనీ కళాశాల ప్రిన్సిపాల్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కం దుల చంద్ర ఓబుల్ రెడ్డి అభినందిస్తూ నేష నల్స్ కు అర్హత సాధించి కప్పు గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్, టీ.నారాయణ, బి.వంశీ నాయక్‌ను అభినందించారు

రైతుల హక్కుల పరిరక్షణలో ఆచార్య ఎన్‌జి రంగాకు అగ్రస్థానం

విశాలాంధ్ర-పులివెందుల: రైతుల హక్కుల పరిరక్షణలో ఆచార్య ఎన్‌జి రంగాకు అగ్రస్థానం లభించిందని ఫుడ్‌టెక్నాలజీ అసోసియేట్ డీన్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవ్ అన్నారు. స్థానిక "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" లో "ఆచార్య ఎన్.జి. రంగా గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.జి. రంగా గారి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. మాధవ్ మాట్లాడుతూ రైతులు, కౌలుదారులు, వ్యవసాయ కూలీలు, దళితులు, ఇలా గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా పేదరికంలో నలిగిపోతున్న ప్రతి రంగం వారి కరంగా చేసిన కృషి మరువలేనిదన్నారు. అందుకే ఎన్.జి. రంగా పేరును మన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నివేదిత, అధ్యాపకులు అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన గురు నిలయం ప్రారంభం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలో వెలసిన టువంటి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి ఆవరణలో నూతన గురు నిలయాన్ని గురువారం కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ గాలిబాలి ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ కథోలిక గురువుగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నూతన గురు నిలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.లక్కిరెడ్డిపల్లి విచారణ గత 20 సంవత్సరములుగా దినదినాభివృద్ధి చెందు తూ ఉందని రాబోయే రోజుల్లో ఇంకా మెండుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు.అనంతరం బిషప్ గాలి బాలి ఆధ్వర్యంలో దివ్యబలి పూజను ఘనంగా సమర్పించారు. అనంతరం చర్చి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప మేత్రాసన గురువులు,కన్యాస్త్రీలు,సంఘ పెద్దలు, విశ్వాసులు,భక్తులు పాల్గొన్నారు.

ఆ ముగ్గురిని వివరణ కోరిన సూపరింటెండెంట్

విశాలాంధ్ర వార్తకు స్పందన..

విశాలాంధ్ర-కడప : "మార్పురాని జిజి హెచ్ పరిపాలన విభాగం" శీర్షికన విశాలాంధ్ర లో ప్రచురితమైన విధానంపై సంబంధిత అధికారులు అలెర్ట్ అయ్యారు. సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలంతే కాని బయటకు ఎలా చెబుతారని పలువురి ఉద్యోగులను అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.జిజిహెచ్ రిమ్స్ పరిపాలన విభాగంలో ముగ్గురు ఆఫీస్ సూపరింటెండెంట్లు ఉన్నారు. వారందరినీ పరిపాల విభాగం అధికారి ఎల్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి ఛాంబర్ నందు ఈ నెల 6వ తేదీ విశాలాంధ్ర లో వచ్చిన కథనంపై పరిపాలన విభాగంలో పనిచేసే ఆఫీస్ సూపరింటెండెంట్లను వారి ఛాంబర్ కి పిలిపించుకొని ఆ ముగ్గురిని మీరు నాకు వివరణ ఇవ్వాలని కోరినట్లు సమాచారం.వారందరూ మాకు ఈ వార్తకి ఏటువంటి సంబంధం లేదు అని తెలిపారని తెలిసింది.తర్వాత మీకు ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని మీ సనస్యలు నేను పరిష్కరిస్తాను అని మాట్లాడినట్లు తెలిసింది .సమస్యలు మనమే పరిష్కరించుకోవాలని అన్నట్లు తెలిసింది.

ఇండ్లపై సోలార్ ప్యానళ్ళ ఏర్పాట్లను ప్రోత్సహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా వ్యాప్తంగా పీఎం సూర్యఘర్ పథకం కింద ఇండ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నందలి తన ఛాంబర్ లో "పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన" పథకం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈ పథకం అమలు తీరు, విధి విధానాలు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అంశాలు, ఇప్పటివరకు ఎవరెవరు దరఖాస్తు చేసుకున్నారా, వాటి అమలు తదితరాలలో అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తంగా 837 మంది ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారని ఏ కేటగిరిలో ఆసక్తి ఉందో అందుకు సంబంధించిన మొత్తాన్ని లబ్ధిదారు చెల్లించిన పిదప తదుపరి కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు.

2026-27లోగా ఒక కోటి గృహాలపై ఈ సోలార్ ప్యానల్ అమర్చడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, నెడ్ క్యాప్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్లారెడ్డి, ఎల్డీఎం ఆంజనేయులు, కమిటీ సభ్యులు వార్డు కౌన్సిలర్ భారతి, మల్లూరు పంచాయతీ సర్పంచ్ నజీర్ భాష, విద్యుత్ శాఖ డీఈ, ఏఈ లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి) సూచించారు. హౌసింగ్ కు సంబంధించి లేఅవుట్ వారీగా దశల వారి ప్రగతిపై మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష చేశారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే బిఎల్, ఆర్ఎల్ దశల ప్రగతిని సమీక్షించారు. ఇల్లు పూర్తి చేసుకోవడానికి ఎవరికైనా డబ్బులు అవసరం ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని ఏపీఎంకు సూచించారు. బిఎల్ నుంచి ఆర్ఎల్ వరకు నిర్మాణంలో ఉన్న ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికి ఎవరికైనా పట్టా ఇచ్చి ఉంటే రద్దు చేయాలని తాసిల్దార్లు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ ప్రగతి పై ప్రతిరోజు హౌసింగ్ సిబ్బందితో సమీక్ష చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. మంజూరైన ప్రతి ఇంటిని మూడు రోజుల్లోపు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. సిటిజన్ చార్ట్ మేరకు రెవెన్యూ సర్వీసులను నిర్ణీత కాలపరిమితిలోగా పారదర్శకంగా అందజేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాల్లో పలు సూచనలు జారీ చేశారు. కలికిరి రెడ్డివారిపల్లి 1 లేఔట్ ను కలెక్టర్ అధికారులతో సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. సదరు లేఔట్ లో ఎన్ని ఇండ్లు ఉన్నాయి, ప్రగతిలో ఉన్న వాటి సంఖ్య ఎంత అని మండల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను కలెక్టర్ ప్రశ్నించగా... లేఅవుట్లో 203 ఇల్లు మంజూరు అయ్యాయని, 120 ఇళ్ళు ప్రగతిలో ఉన్నవని, మిగిలినవి కూడా వివిధ దశలో ఉన్నట్లు కలెక్టర్కు వివరించారు. తుది దశలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. సంబేపల్లి అంగన్వాడి ప్రీ స్కూల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ పరిశీలించారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు, హాజరు శాతం ఎంత, సరిగా హాజరు కాని వారి గురించి కారణాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి స్కూల్ ను మరింత మెరుగుగా నిర్వహించాలని టీచర్లు, ఆయాలు, సూపర్వైజర్ కు సూచించారు. సంబేపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో ఒకే పట్టాను ఇరువురు వ్యక్తులకు ఇచ్చిన అంశంలో... స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి రికార్డులను, స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న ఆధారాల మేరకు లబ్ధిదారుకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆరు సెంట్లు స్థలాన్ని ముక్కాగా కొలతలు వేసి అందజేయాలని, మరొక వ్యక్తికి అర్హతను బట్టి వేరే ప్రాంతంలో ఇంటి పట్టా మంజూరుకు సిఫారసు చేయాలని అధికారులు కలెక్టర్ సూచించారు. సంబేపల్లి మండలంలోని మూటకట్ల రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 467లో 40 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు... సదరు స్థలాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి స్వయంగా పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని, రక్షణ ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా... మండలంలోని ఎర్రగుంట్ల గ్రామం లో హైవే నుంచి కేజీబీవీ స్కూల్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వరకు 287 మీటర్ల మేర నిర్మించిన సిసి రోడ్డు ను కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణం నాణ్యతలో ఎక్కడ రాజీ పడరాదని అధికారులకు సూచించారు. పనులన్నీ డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి, రాయచోటి ఆర్డీవోలు రాఘవేంద్ర, శ్రీనివాస్, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, డిపిఓ బలరామిరెడ్డి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంఈఓ లు, హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

చంద్రశేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం బొజ్జావారిపల్లి గ్రామపంచాయతీలోని హరిజనవాడకు చెందిన గానిగపెంట సుధాకర్ అన్న చంద్రశేఖర్ ఆకస్మికంగా మృతి చెందారు.ఈ విషయాన్ని స్థానిక వైసిపి నాయకుల ద్వారా తెలుసుకున్న వైసిపి సీనియర్ నాయకులు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి హుటాహుటిన హరిజనవాడకు వెళ్లి చంద్రశేఖర్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖర్ కుటుంబానికి వైసిపి అండగా ఉంటుంది ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ధ్వజారెడ్డి వెంట వైసిపి నాయకులు మల్లు కృష్ణారెడ్డి,బత్తల సుబ్రమణ్యం, పురుషోత్తం, సుధాకర్, గిరి, స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని పూలమాలవేసి నివాళులు అర్పించారు.

మౌలానా అబుల్ కలాం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి పాఠశాల నందు మన భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం యొక్క కార్యక్రమములు చేపట్టాలని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి లక్ష్మీ రెడ్డి అన్నారు గురువారం వారి కార్యాలయం నందు మూలాన అబుల్ కలాం పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఉర్దూ అధ్యాపకులు డాక్టర్ అంజాద్ బాషా ఆర్ఆర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరిముల్లా. విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గౌరవాన్ని నిలబెట్టుకోలేదు

అందుకే కుర్చీ కింద వేశాం : మేయర్ సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో కడప ఎమ్మెల్యే మాధవికి గౌరవం ఇచ్చి మేయర్ సీటు పక్కన కుర్చీబెట్టాం, ఆమె ఆ గౌరవాన్ని నిలుపుకోలేక పోయిందనీ, అందుకే కుర్చీ కింద వేశామని మేయర్ సురేష్ బాబు తెలిపారు. గురువారం సర్వసభ్య సమావేశం బైక్ హార్ట్ చేసిన తర్వాత మేయర్ ఛాంబర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకడప వాసులు ప్రేమ పూర్వకంగా ఉంటారని తెలిపారు. నేను జడ్పీ చైర్మన్గా ఉన్న సమయంలో అధికార పార్టీ వారితో అందరం కలిసి మెలిసి పోయే వాళ్ళమని చెప్పారు. ఎమ్మెల్యేని అగౌరవ పరచలంటే లోపలికి రాకుండా నిరసన తెలపాలనుకున్నామని, కానీ ఆమెను గౌరవించి లోపలికి రానిచామని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండేవని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే అవకాశం ఉండేదని తెలిపారు. ఎక్కువ కాలం ప్రతిపక్షంలోనే ఉన్నామని చెప్పారు. ఏ పార్టీ వారినైనా ఎంతో గౌరవం ఇచ్చేవాళ్ళమన్నామన్నారు. మర్యాద పూర్వకంగా వ్యవహరించామని పేర్కొన్నారు. గత సమావేశంలో మహిళా కార్పొరేటర్ ను అవమానంగా ఎమ్మెల్యే మాట్లాడిందని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి నియంతలా వ్యవహరిస్తోందని విమర్శించారు. నియంత పోకడలతో వ్యవహారం చడం సరికాదని తెలిపారు. హిట్లర్ నియంత పాలన సాగుతోందని చెప్పారు.అధికారంలోకి వచ్చి 5నెలల అయ్యింది ఎంత మందికి దీపం పథకం అమలు చేస్తున్నారు. రూ.876కోట్లు గుంతల పూడిక మంజూరు చేశారని తెలిపారు. టిడిపి కార్యకర్తలకు దోచి పెట్టడం కోసమేనా వందలాది మందితో సమావేశానికి రావడం ఎంటన్నారు.ఎమ్మెల్యే ఎక్స్ ఆఫీసియో మెంబర్ మాత్రమే అన్నారు. కుమ్మక్కు అయ్యారని నిందెలు వేయ డం తగదనీ తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ల ఏ పార్టీ అధికా రంలో ఉన్న పనుల కోసం కాళ్ళ పట్టుకొనే వ్యక్తిని కాదన్నారు.ప్రజా సమస్యలపై చర్చించకుండా వాదనకు దిగడం సరికాదని తెలిపారు. స్వంత అజెండాపై ఎమ్మెల్యే మాట్లాడటంతోనే కార్పొరేటర్లు బహిష్కరణ చేశారని చెప్పారు. మీకన్నా పెద్ద పదవిలో ఉన్నానని గర్వంతో మాట్లాడటం ఎమ్మెల్యేకి తగదని హితవు పలికారు.గత సమావేశంలో కార్పొరేటర్ల భర్తలకు ఏమి పని అడిగిన ఎమ్మెల్యే, మరి అలాంటప్పుడు టి డి పి నేతలకు సమావేశంలో పనేంటి అని ప్రశ్నించారు. ఎంతో గౌరవం ఇచ్చాం, దాన్ని ఎమ్మెల్యే మాధవి నిలబెట్టుకోలేకపోయిందని పేర్కొన్నారు

అక్రమ సంపాదనకు సహకరించలేదనే ఎస్పీ బదిలీ :రాచమల్లు విమర్శ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుల అవినీతి అక్రమాలకు సహకరించడం లేదనే నిజాయితీ గల జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును బదిలీ చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. గురువారం వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలలకే బదిలీ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలియాలన్నారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్శవర్ధన్ రాజు కడప జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్, అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపారని, పూర్తిగా అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్టవేశారని అన్నారు.బదిలీ వెనుక సోషల్ మీడియా రవీంద్రారెడ్డిని శిక్షించకుండా వదిలిపెట్టారన్నా కారణాలు చూపి బదిలీ వేటు వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. జిల్లాలో ప్రతి స్టేషన్‌లో అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారంటే అందుకు జిల్లా ఎస్పీ కారణం అన్నారు. పోలీసు వ్యవస్థలో రాజకీయ జోక్యం ఉంటే పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, గుర్రం లావణ్య, జయంతి, గరిశపాటి లక్ష్మిదేవి, నాగరాజు, పోసా భాస్కర్, రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు:ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-రామసముద్రం:రామసముద్రం మండలం కురిజల పంచాయతీ కేంద్రంలోని పురాతన చెన్నకేశ వస్వామి ఆలయ భూమి లీజు విషయమై బుధవారం వివాదం చోటు చేసుకుంది. గ్రామంలో అతి పురాతనమైన ఆలయం గత కొన్ని ఏళ్లుగా ధూప దీప నైవేద్య పూజలు లేక శిథిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయాన్ని పునరుద్ధరణ చేసి కొత్త ఆలయం నిర్మించాలని గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. ఆలయానికి సంబంధించి సర్వే నంబర్ 52/14లో 1.6 సెంట్ల భూమి ఉంది. దీనిని గత ముప్పై సంవత్సరాలుగా ఇదే గ్రామానికి చెందిన జంగారెడ్డి అనుభవిస్తూ ఉన్నారు. ఈనేపథ్యంలో ఆలయ భూమిని దేవాదాయశాఖ వారు వేలంపాటలో హెచ్చుపాట పాడిన వారికి లీజుకు ఇచ్చి తద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ నిర్మాణానికి వెచ్చించాలని నిర్ణయించుకున్నారు. ఇవిషయమై గ్రామ సభ నిర్వహించగా జంగారెడ్డి లీజును వ్యతిరేకిస్తూ దేవాదాయ శాఖ అధికారులను అడ్డుకున్నారు. ఇవిషయమై చెంగారెడ్డి అనుచరులకు, ఎండోమెంట్ అధికారుల మధ్య మద్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయంపై మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడంతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. నేడు ఏడుగురు కమిటీ సభ్యులు ద్వారా రెవెన్యూ, మండల అభివృద్ధి, పోలీసు, ఎండోమెంట్ అధికారుల సమక్షంలో లీజు వేలంపాట నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ చిన్నస్వామి సీతారామస్వామి మాజీ జెడ్పిటిసి ముని వెంకటస్వామి బిసి సెల్ వెంకటరమణ నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దర్గా ఉరుసు మహోత్సవానికి రాచమల్లుకు ఆహ్వానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: త్వరలో కడపలో జరగబోయే పెద్ద దర్గా ఉరుసు మహొత్సవానికి వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డికు, మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డిలకు దర్గా చీఫ్ ముజావర్ అమీర్, కమిటీ సభ్యులు జబీబుల్లాషా, మహమ్మద్ అలీషా మరియు ముర్షద్, ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ సెక్రటరీ ఖాసీంలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ద దర్గా చరిత్రను వారివి వివరించారు.

బాల్ బ్యాట్మెంటన్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆలిండియా బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేయడం జరిగిందని కోచ్ అవినాష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో తన జట్టు వివిధ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానాలను కైవసం చేసుకుంటూ వచ్చిందని తెలిపారు తొలుత తన కోచ్ లో తమ జట్టు మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర నేషనల్ స్థాయి వరకు సాధించిందని ఆయన పేర్కొన్నారు ఈ నెల 8 నుంచి 10 వరకు నంద్యాలలో జరిగే బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేసిన రాచూరి కిరణ్ నరేంద్ర మనోజ్ చరణ్ రాహుల్ రెడ్డి అవినాష్ రెడ్డి రమణ హరినాథ్ లకు అవినాష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

చెన్నప్పగారిగడ్డ స్త్రోత్రీయ భూములను పంపిణీ చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర-మదనపల్లె: ములకలచెరువు మండలం గుడుపల్లి పంచాయతీ చెరువు కింద పల్లి సమీపంలో ఉన్నటువంటి చిన్నప్ప గారి గడ్డ సో త్రీయ భూములు 220 ఎకరాలు భూములను దళిత గిరిజన వెనకబడిన వర్గాలకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప అన్నారు. గురువారం సిపిఐ మండల కార్యదర్శి కే అంజనప్ప అధ్యక్షతన భూ పోరాట సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్రిష్ణప్ప మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వంలో చెన్నప్ప గారి గడ్డ శాస్త్రీయ భూములు అనంతపురం జిల్లాకు సంబంధించిన భూస్వాములు ధనవంతులు అగ్రకులాల వారికి గత ప్రభుత్వం అక్రమంగా 70 ఎకరాలను కట్టుబెట్టుందని, జగనన్న భూ సర్వే పేరుతో కోట్ల రూపాయలు పక్క జిల్లాకు చెందిన భూస్వాములు వైయస్సార్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. తర్వాత దొంగ రికార్డ్స్ సృష్టించి చిన్నప్ప గారి గడ్డ భూములు రి సర్వే పేరుతో పక్క జిల్లాకు చెందిన వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పారని వీటి వెనక కోట్ల రూపాయలు రెవెన్యూ అధికారులు వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు దోసుకున్నారని వారి ఆరోపించారు. నేడు చెరువు కింద పల్లి సమీపంలో ఉన్న చెన్నప్ప గారి గడ్డ భూముల అక్రమాలను పరిశీలించడం జరిగినది దొంగ పాసుబుక్కులు దొంగ ఆన్లైన్లో రద్దు చేయాలని వారు డిమాండ్ చేశా రని, మండలా నికి చెందిన బహుజనలు వ్యవసాయ కూలీలు దళిత గిరిజ నులు వెనకబడిన వర్గాలు ఒక సెంటు భూమి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గతంలో 1991లో ఈ సోస్త్రీయ భూములను పేదలకు పంచాలని నాటి వామపక్ష ఉద్యమం నడిచిందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం చిన్నప్ప గారి గడ్డ స్త్రోత్రీయ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పక్క జిల్లాకు చెందిన భూస్వాములు ధనవంతులు రాజకీయ అండదండలతో గత ప్రభుత్వంలో దొంగ రికార్డ్స్ సృష్టించి అక్రమంగా గత తాసిల్దారుగా పనిచేసినటువంటి శ్రీనివాసులకు కోట్ల రూపాయల అప్పజెప్పి అక్రమ ఆన్లైన్ చేశారని వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. వారి డిమాండ్ చేశారు. తంబాలపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ మాట్లాడుతూ చిన్నప్పగారిగడ్డ సో త్రీయ భూములు పేదలకు దక్కే దాకా తమ పార్టీ అండగా ఉంటుందని ఈరోజు చెన్నప్ప గారి గడ్డ సో త్రీర్య భూములను పేదలతో కలిసి పరిశీలించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వేమ నారాయణ, నిజాం, సిపిఐ నాయకులు చంద్ర, నరసింహులు, పాపులమ్మ, కదిరమ్మ, గంగులమ్మ, శివమ్మ, రమణమ్మ, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై విమర్శలు మానుకో :జనసేన నేత జిలానీ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం రాచమల్లు ప్రసాద్ ఒడ్డికి పరిపాటిగా మారిందని ప్రభుత్వంపై విమర్శలు మానుకుంటే బాగుంటుందని జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ ఎస్.జీలాని బాష పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జీలాని బాష మాట్లాడుతూ ఇటివల మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వం వందమంది అమ్మాయిల మాన ప్రాణాలు పోయాయని మాట్లాడటం సమంజసం కాదన్నారు. వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో 30వేల మంది అమ్మాయిలు అదృశ్యమై పోయారని మా నాయకుడు పవన్‌కళ్యాణ్ లెక్కలతో సహా బయట పెట్టారని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో పోలీసు పనితీరును మా నాయకుడు ప్రశ్నించాడు ప్రొద్దుటూరులో వైసీపీ కార్యకర్త వద్ద మద్యం బాటిల్లు పట్టుకున్న ఎస్ఈబి అధికారులపై మాట్లాడిన మాటలు ఎవరు మరచిపోరన్నారు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి చెప్పేది ఒకటి చేసేది ఇంకొకటని ఎద్దేవా చేశారు. రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వైసీపీ పాలనకు టీడీపీ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిరంజీవి రాయల్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనా సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ క్యాన్సర్ దినం సంధర్భంగా స్థానిక వైఎం ఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు క్యాన్సర్‌పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం అన్నారు. ముందస్తు పరీక్ష క్యాన్సర్‌కు రక్ష అన్నారు. మహిళలలో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, మగవారిలో నోటి క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్ వస్తాయని తెలిపారు.అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఓఎంవి సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పీలేరు:గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి. చెందిన సంఘటన పీలేరు శివారు ప్రాంతంలో చోటు చేసుకుంది. మృతుడు కెవి. పల్లి మండల మఠంపల్లి గ్రామానికి చెందిన ఈ. చిన్నయ్య (35) పీలేరు నుండి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనం లో వెళ్ళుతుండగా పీలేరు - కడప జాతీయ రహదారి అయిన వెంకటాద్రి ఇండ్లు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తలపై బలమైన గాయం అయి త్రివ రక్త శ్రవం అయింది.

ఎంబెడెడ్ సిస్టమ్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఎంబెడెడ్ సిస్టమ్ పై ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.రమణా రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాడార్ టెక్ సంస్థ నుండి సురేష్ పాల్గొని, విద్యార్థులకు ఎంబెడెడ్ సిస్టమ్ ప్రాముఖ్యత, తత్సంబంధిత సాంకేతికతలు, పరిశ్రమలో వాటి వినియోగం గురించి వివరించారు. విద్యార్థులు సురేష్ పరస్పర ప్రశ్నల ద్వారా సాంకేతిక అవగాహనను పెంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో రాడార్ టెక్ సంస్థ ప్రతినిధి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి, ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

15లోపు ఎన్‌పీసీఐ లింక్ చేసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:సంక్షేమ పథకాలు అమలు చేయడం సులభతరం చేయాలనే ఉద్దేశంతో 18సంవత్సరాల పై బడిన వారి బ్యాంక్ అకౌంట్‌కు ఎన్‌పీసీఐ లింక్ ఉండాలని, అలా లింక్ లేని వారి లిస్ట్ గ్రామ సచివాలయ కార్యాలయాలకు పంపడం జరిగిందని, నవంబర్ 15వ తేది లోపు ఎన్‌పీసీఐ లింక్ చేసుకోవాలని పోస్టర్ సూపరింటెండెంట్ జి.కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్షేమ పథకాల నగదు అకౌంట్‌లలో పొందడానికి అధార్ సీడింగ్ కూడ తప్పనిసరి అని, ఇంకను సుమారు 65లక్షల మందికి ఎన్‌పీసీఐ మ్యాపర్‌లో ఆధార్ సీడింగ్ లేకపోవడం వల్ల వాళ్లు సంక్షేమ ఫలాలు పొందలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి ప్రాంతీయ సచివాలయ పరిధిలో పోస్ట్ ఆఫీస్ ద్వారా ఐపీపీబీ అకౌంట్లను ఓపెన్ చేయడం జరుగుతుందని, ఆ పనిని చేయించుకోవడానికి మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

ప్రైవేట్ హాస్పిటల్లో మహిళ మృతి పై విచారణ



విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పట్టణంలో ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మహిళ మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ మేరకు మృతెకాలి కుటుంబ సభ్యులు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. న్యాయం చేయాలని కోరడంతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, అన్నమయ్య జిల్లా డిఎంహెచ్ఓ కొండయ్య, డిసిహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్ లు, వైద్య నిపుణులు శివరామకృష్ణ రేవతి బృందం చే గురువారం పీలేరు పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ ను సందర్శించి విచారించారు. ఆర్డిఓ వెంట పీలేరు తాసిల్దార్ భీమేశ్వరరావు, వీఆర్వోలు రెవిన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

విశాలాంధ్ర-రామాపురం : ఆదర్శ పాఠశాలలో ఘనంగా 75వ స్కౌట్ వ్యవస్థాపక దినోత్సవంనిర్వహించారు. స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఆదర్శంగా నిలవాలని జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం రామాపురం ఆదర్శ పాఠశాలలో స్కౌట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్కౌట్ పథకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు రామాపురం ఆదర్శ పాఠశాల వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం పెంపొందడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. స్కౌట్స్ శిక్షణ ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. దానితోపాటు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరతాయన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, గైడ్ కెప్టెన్లు చంద్ర సేన, శివలీల, రమీజా, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతి చెందిన మేస్త్రి కార్మికుడు ఇబ్రహీం కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పీలేరు : మృతి చెందిన కార్మికుడు మేస్త్రి కూలి ఇబ్రహీం కుటుంబానికి పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేసినట్లు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బలరాం, జిల్లా సెక్రటరీ ప్రభాకర్ రాజు లు తెలిపారు ఈనెల 4వ తేదీన పీలేరు పట్టణం మోడల్ కాలనీకి చెందిన మేస్త్రి కూలి ఇబ్రహీం బిల్డింగ్ నిర్మాణ పనిచేస్తూ ప్రమాదవశాత్తు మూడవ అంతస్తు పై నుండి కిందపడి మృతి చెందిన సంఘటన పాఠకులకు విదిథమే ఈ మేరకు పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ తరపున అందరూ సంయుక్తంగా 30 వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుడు ఇబ్రహీం కుటుంబానికి గురువారం వారి నివాసం వద్ద అందజేశి యూనియన్ తరపున ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా బలరాం, ప్రభాకర్ రాజు లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డును తీసుకోవాలని, గతంలో తీసుకున్నవారు క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని తెలియజేశారు ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ పథకాలను ఆ కుటుంబం పొందే అవకాశం ఉంటుందన్నారు మృతుడు ఇబ్రహీం కుటుంబానికి చేయూతనిచ్చిన వివిధ రకాల కార్మికులందరికీ పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ తరపున పేరుపేరునా ధన్య వాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా నెంబర్ మస్తాన్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు గండికోట వెంకటేష్, బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు సన్ముగం, సయ్యద్ సావల్లి, షామీర్ భాష, మస్తాన్, కరిముల్లా, మృతుడి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికకు దారి లేక దారి పక్కనే పాతిపెట్టాం

స్మశానానికి దారి కేటాయించండి.

ఇంచార్జి తహసీల్దార్ కు ఎస్ రాజంపేట ఎస్సీలు వినతి

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం ఇంచార్జి తహసీల్దార్ మాధవి లత కు ఎస్ రాజంపేట ఎస్సీ లు తమ గ్రామంలోని స్మశాన వాటికకు దారి సమస్యను పరిష్కారించాలని గురువారం వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం మేరకు వివరాలిలా ఉన్నాయి. సిద్దవటం మండలం ఎస్. రాజంపేట గ్రామస్తులం మాకు స్మశానం లేక పక్కన వున్న పెన్నా నదిలో శవాలను పాతిపెట్టేవాళ్లము. స్మశాన వాటికకు వెళ్ళడానికి సుమారు 30 సంవత్సరాల కిందట ఉమ్మడి కడప జిల్లా కలెక్టరు తమ గ్రామానికి స్మశానవాటికకు వెళ్ళటానికి దారి కాకర్ల చెన్నారెడ్డి అనే రైతు పొలములో నుండి తమకు దారి మంజూరు చేశారు. వారికి భూమి నష్టం జరిగింది. కాబట్టి ప్రభుత్వ భూమి సుమారు 40 సెంట్లు భూమిని ఇవ్వడం జరిగింది. అయితే వారి కుమారుడు అయిన కాకర్ల ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి ఈ స్మశాన వాటిక దారి మాది ఈ దారిలో వెళితే మర్యాదగా వుండదు ఎవరిని అడిగి పోతున్నారు. అని భూతులు మాట్లాడుతున్నాడు. తమ గ్రామంలో ఎవరన్నా చనిపోతే మేము ఎక్కడ శవాన్ని పాతి పెట్టాలో తెలియడం లేదు గతిలేక దారి పక్కనే పాతిపెట్టడం జరిగింది. రాబోయె కాలానికి మేము ఎక్కడకి వెళ్ళాలి. అలాగే మా గ్రామంలోని మరియు అడవిలోని వరద నీరు పెన్నా నదిలోకి వెళ్ళడానికి వాగు వుండేది కాని వారు దాన్నీ కూడా పూడిచ్చి పోలాన్ని చేసుకున్నారు. వర్షం నీరు ఎలా వెళ్లలేక మా ఇండ్లలోకి వస్తున్నాయి. ఎస్సీ (మాల) లు గా వున్న మామీద కుల వివక్ష చూపుతున్న కాకర్ల ప్రతాప్ రెడ్డి అనే వారి మీద చర్య తీసుకోని మా గ్రామానికి మీ సమక్షంలో న్యాయం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నామని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.

రైతు సేవ కేంద్రాన్ని సందర్శించిన నాగేశ్వరరావు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలోని శివపురం రైతు సేవ కేంద్రం ను జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం జొన్న మినుము పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. రైతులకు జొన్న పంటను సందర్శించి కత్తెర పురుగు నివారణకు డెలిగేట్ లేదా బార జెడ్2.5 ఎం ఏల్ నీటికి కలిపి పిచికారి చేయాలని ఆముదము బంతి లాంటి ఎర్ర పంటలను జొన్న మొక్కజొన్నలలో చుట్టూ కంచపంటగా వేసుకోవాలని సూచించారు. మినుములో లద్దపురుగు నివారణకు ఫ్లూ బెండమైడ్ 2.0ఎంఎల్ లీటర్ నీటికి కలిపి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ను సందర్శించి విత్తనా మరియు ఎరువుల నమూనా పరీక్షల ఫలితాలు మరియు పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కృష్ణమూర్తి ఏవో పసల ప్రసన్న, రైతు సేవా కేంద్రం సిబ్బంది హరిత బేబీ దేవి,రైతులు పాల్గొన్నారు.

పీలేరులో జాతీయ క్యాన్సర్ డే అవగాహన ర్యాలీ-డా. చంద్రశేఖర్

విశాలాంధ్ర-పీలేరు : క్యాన్సర్ వ్యాధిని ముందే గుర్తిస్తే నివారణ సాధ్యమే అని అందుకు సంపూర్ణ అవగాహన అవసరమని డా:చంద్రశేఖర్ అన్నారు.గురువారం జాతీయ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. శ్రీ చైతన్య కాలేజ్ విద్యార్థులకు క్యాన్సర్ రకాలు, వాటి తీవ్రత, లక్షణాలు, చికిత్స మొదలగు అంశాలపై అవగాహన కల్పించి, సాధారణ స్థాయికి మించి శరీరముపై అసహజ కణాలను (కణితి) అనుమానించి వ్యాధి నిర్ధారణ అవసరమని వివరించి, అతి త్వరలో నిర్వహించే ఇంటింటి సర్వేలో అనుమానిత క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను నమోదు చేయు కార్యక్రమానికి, ఆరోగ్య సిబ్బందికి చేయూత నివ్వాలని విద్యార్థులను చంద్రశేఖర్ కోరారు.మంచి అలవాట్లతో మనం క్షేమం అంటూ.. నినాదాలు చేస్తూ విద్యార్థులు,ఆశా కార్యకర్తలచే పురవీధుల గుండా ర్యాలీ ,మరియు కూడలిలో మానహారం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ,రత్నం, ఏఎన్ఎంలు,సిహెచ్ ఓ లు,ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో భూ సమస్యలు పరిష్కరించుకోండి

విశాలాంధ్ర- పీలేరు : రెవిన్యూ గ్రామ సదస్సులో ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని పీలేరు డిటి సుబ్రహ్మణ్యం తెలిపారు.రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం విషయమై గురువారం జాండ్ల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభలో 58 అర్జీలు రైతుల నుండి రాగా ఇందులో 31 అర్జీలు విస్తీర్ణంలో వ్యత్యాసం,4 అర్జీలు జాయింట్ ఫీల్ విభజన, 5 అర్జీలు పట్టాదారు పేరు మార్పు, రాస్తా సమస్య 1, ఆన్‌లైన్ విస్తీర్ణం తొలగించడం 1, నోషనల్ ఖాతా నుండి సాధారణ ఖాతా 1, మిస్సింగ్ సర్వే నంబర్ 8 అర్జీ వచ్చినది.గ్రామ సభ యందు మండల సర్వేయర్ కిరణ్మయి, గ్రామ సర్వేయర్ మహేష్,గ్రామ రెవిన్యూ అధికారి హేమంత్ నాయక్,పీలేరు గ్రామ సర్వేయర్లు,పంచాయతీ సెక్రటరీ నవీన, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో రాజంపేటను ప్రథమ స్థానంలో నిలపాలి : సుగవాసి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట నియోజవర్గంలో టిడిపి సభ్యత్వాలను వేగవంతం చేసి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలో రాజంపేట ప్రథమ స్థానంలో నిలపాలని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం రాజంపేట మండలం కూచివారిపల్లె పంచాయతీలో నిర్వహించిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100 సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ టీడీపీ సభ్యత్వం ఇస్తుందని చెప్పారు.మన కుటుంబాల కోసం సీఎం చంద్రబాబు అలోచించి 2లక్షలు ఉన్న భీమను 5లక్షలకు పెంచారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, గీతాంజలి రమణ, దగ్గుపాటి రవి, దగ్గుపాటి బ్రహ్మయ్య, రామ నర్సింహులు, వెంకటయ్య, కిషోర్, జగదీష్, నరసింహ, రవి, రాజశేఖర్, సంజీవరావు, శామీర్ భాష, రమణ, నరసింహులు, శ్రీలత, రమాదేవి, శాంత కుమారి, సరస్వతి, విజయ, మరియు కూచివారిపల్లి గ్రామ ప్రజలు, మహిళలు మరియు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జీవనోపాధికి సహకరించి దాతృత్వం చాటుకున్న కువైట్ జనసేన సభ్యులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అనే సూక్తిని ఆదర్శంగా తీసుకుని ఇబ్బందులు పడుతున్న వారిలో గల్ఫ్ ఎన్ఆర్ఐ కువైట్ సభ్యులు వెలుగు నింపి మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రంలో రెడ్డిమణి అనే జనసైనికుడు జీవనోపాధి నిమిత్తం తమ తల్లిదండ్రులతో కలసి చిన్న హెూటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగించేవారు. 3 నెలల క్రితం దురదృష్టవశాత్తు అగ్నిప్రమాదం సంభవించడంతో నిత్యావసర వస్తువులు, వంట పాత్రలు కాలిపోయి జీవనోపాధి కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గల్ఫ్ ఎన్ఆర్ఐ కువైట్ సభ్యులు కంచన శ్రీకాంత్, అల్లం రమణ, డాక్టర్ శ్రీధర్, ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ జిగిలి ఓబులేసు, బిరదా సూర్యనారాయణ, అల్లం ఫ్రేమ్ రాయల్, కొమ్మినేని బాలాజీ, కాసా వెంకీ, పసుపులేటి రాజేష్, బుర్ర శంకర్, కంచన చంద్రశేఖర్, గంగయ్య ముందుకు వచ్చి హెూటల్ నిర్మించుకోవడానికి ఉన్నంతలో ఉదారతతో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. హెూటల్ నిర్మించుకోవడానికి ఆర్థికసాయం అందించిన వారికి రెడ్డిమణి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కువైట్ ఎన్ఆర్ఐ మీడియా సభ్యులు మర్రి రెడ్డిరాయల్, స్థానిక జనసేన పార్టీ నాయకులు అల్లం పిచ్చయ్య, ముద్దపోలు సభాపతి, ముత్యాల కిషోర్ కుమార్, దాసరి వీరేంద్ర, శ్రీకారం ప్రకాష్, పగడాల మణి, లాయర్ చంద్ర, జనసేన పార్టీ దళిత నాయకులు నగిరిపాటి మహేష్, నల్లంశెట్టి కిషోర్ తదితరులు పెద్ద ఎత్తున హెూటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతుశాస్త్ర శాఖ వారి ఆధ్వర్యంలో డీబీటీ స్టార్ స్టేటస్‌లో భాగంగా ప్రొఫెసర్ రామకృష్ణచే అదితి ఉపన్యాసం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్ని శలు కష్టపడాలని గొప్ప గొప్ప శాస్త్రవేత్తల యొక్క అనుభవాలు, ఉపన్యాసాలు ముఖ్యంగా విద్యార్థి దశలో ఎంతగానో తోడ్పడతా యని తెలియజేశారు. ప్రముఖ వక్తగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ తన జీవితంలో ఉన్నత దశను చేరుకోవడానికి నిరంతర శ్రమ ఏ విధంగా ఉపయోగ పడింది అలాగే ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీ అనేది ఏ విధంగా విద్యార్థులకు ప్రాముఖ్యంగా బయోటెక్నా లజీ బయో ఇన్ఫర్మేటిక్స్ పరిశోధనలలో ఏవిధంగా ఉపయోగ పడుతుంది అనే విషయాలను వివరించారు. నూతన పరిశోధనలు పరిష్కార మార్గాలను సూచి ంచడంలో ఏ విధంగా మనిషి యొక్క మనుగడకు ఉపయోగపడతాయి అనే అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డీబీటీ

కోఆర్డినేటర్ డాక్టర్ సావిత్రి మాట్లాడుతూ పరిశోధనల యొక్క ప్రాముఖ్యతలు అలాగే పరిశోధనలు మానవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపగలవాని తెలియజేసారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవి శేఖర్ మాట్లాడుతూ అనుభవజ్ఞుల అనుభవాలు విద్యార్థులను ఇంతగానో ప్రోత్సహిస్తాయని ప్రతి విద్యార్థి తనకంటూ ఒక గమ్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్ అధ్యాపకులు నాగేంద్ర కుమార్, మహేష్ అపర్ణ, కల్పన, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర-రామాపురం: ఏపీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారి టీ చైర్మన్ అనిమిని రవి నాయుడు కడప మున్సిపాల్ ఇండోర్స్ స్టేడియం కు గురువారం విచ్చేసిన సందర్భంగా రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్య నిర్వాహ కార్యదర్శి తుమ్మల ఓబులేష్ గౌడ్ గురువారం ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి లో త్వరలో క్రికెట్ స్టేడియాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆయ నకు విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిని స్పోర్ట్స్ అబ్బుగా మార్చాలని ఆయనను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా చలి యువత అధ్యక్షులు నవీన్ రెడ్డి. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్నాథ్ రెడ్డి.టిడిపి నాయకులు నవీన్ లు పాల్గొన్నారు.

నందలూరు ఉరుసు మహోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర - రాజంపేట: నందలూరు మండలంలో కులమతాలకు అతీతంగా నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ మక్దూం బాబా ఉరుసు మహో త్సవంలో పాల్గొనా లని నందలూరు చిన్న పీఠాధిపతి సయ్యద్ హైదర్ హుసేని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు ని కోరారు. గురువారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసు రాజు ను కలిసి నందలూరు మండ లంలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ మగ్దుం బాబా ఉరుసు మహోత్సవం ఈనెల 10 తేదీ గంధము. 11వ తేదీ ఉరుసు నిర్వహించడం జరుగుతుందని నందలూ రు చిన్న పీఠాధిపతి సయ్యద్ హైదర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నందలూరు మాజీ జెడ్పిటిసి శివరామ రాజు, మాజీ నందలూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, షేక్. మౌలా పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుకు బ్రహ్మారథం

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగుతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి మేడా భవనంలో ప్రాత్రికే యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వాలు ప్రారంభిం చిన పది రోజుల్లోనే పదివేల సభ్యత్వాలను మేడా విజయ శేఖర్ రెడ్డి రెఫెరల్ ర్యాంక్ నెంబర్ తో ఇప్పటివరకు 8430 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్రం లోనే రాజం పేట నెంబర్ 2 స్థానంలో ఉండడం అభినందనీ యం అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో రాజంపేట నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతాన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో తెలుగుదేశం పార్టీ బలోపితానికి శక్తి వాంఛన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సభ్యత్వాలు నమోదుకు సహకరిస్తు న్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో రాజంపేటలో కొన్ని అనివార్య కారణాలవల్ల టిడిపి ఓటమి చెందినప్పటికి, సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో మాత్రం మొదటి వరుసలో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ముద్ద ఆదిశేష రెడ్డి, రాజంపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు రాము యాదవ్, రాజంపేట అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు చీనేపల్లి హరీష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

20వ ఏఐఎస్ఎఫ్ మహాసభలను జయప్రదం చేద్దాం: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: అఖిలభారత విద్యార్థి సమాఖ్య కడప జిల్లా 20వ మహాసభలను విజయ వంతం చేద్దామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర, సీపీఐ పులివెం దుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు పిలుపునిచ్చారు. పులివెం

దుల చైతన్య డిగ్రీ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య కడప జిల్లా 20వ మహాసభలకు సంబంధించిన గోడపత్రాలను గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16, 17, 18న మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యారంగం సమస్యలకు స్వాగతం పలుకుతున్నా యని ప్రధానంగా ఉన్నత విద్యా కు సంబంధించి రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్న బకాయిల 75 శాతం విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. మరోవైపు కళాశాల యాజమాన్యాలనుండి ఫీజులు చెల్లించాలని ఫీజుల ఒత్తిడి భారం అధికంగా ఉందన్నారు. మరోవైపు పూర్తి చేసుకున్న కోర్సులకు సంబంధించి డబ్బులు చెల్లించలేక సర్టిఫికెట్లను కళాశాలలోనే వదిలేసి విద్యార్థులలో అయోమయ స్థితిలో నెలకొందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ను విడుదల చేయాలని అదేవిధంగా, ప్రైవేట్ కళాశాల లో పీజీ చదువుతున్న విద్యా ర్థులకు రియంబర్స్మెంట్ కల్పిం చాలని డిమాండ్ చేశారు. గతంలో 77 జీవో తీసుకొని వచ్చి విద్యార్థులకు అందించక పోవడం వల్ల 10 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని తద్వారా డిగ్రీ మరియు పీజీ కోర్సుల్లో విద్యార్థుల సంఖ్య మరియు నాణ్యత ప్రమాణాలు పడిపోయాయని వెంటనే ప్రభుత్వం గుర్తించి జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని అన్నారు ,అదేవిధంగా ఇంటర్, పాఠశాల విద్యకు సంబంధించి, సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాలకు సంబం ధించిన సొంత భవనాల కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు అందించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా 20వ జిల్లా మహాసభలు నవంబర్ 16 17 18 వ తేదీల్లో కడప నగరంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర జిల్లా ప్రతినిధులు హాజరై విద్యారంగ సమస్యల పైన చర్చించి భవిష్యత్తు పోరాటాలకు వేదిక కానున్నదని తెలిపారు. కార్యక్రమంలో వంశీ, సంతోష్, దినేష్, పాల్గొన్నారు.

స్మశాన వాటిక దారిసమస్య పరిష్కారం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం లోని కేంద్ర పరిధిలోని గ్రామాలకు కుల మతాలకు అతీతంగా స్మశాన వాటికకు దారిని ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు, యర్రపురెడ్డి

నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఈ విషయంపై మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన కూడా త్వరలో స్మశాన వాటికలకు దారులు ఏర్పాటు చేయాలని అధికారులకు శ్రీనివాసులు రెడ్డి మరో కొంతమంది నాయకులతో కలిసి,ప్రత్యేకంగా స్మశాన వాటికకు దారిని యంత్రాల మిషన్ తో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ఏళ్లగా దారి లేక స్మశాన వాటికకు శవాలను తరలించే విషయంలో ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతూ అవస్థలు పడే వారిని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏ అధికారి స్పందించక పోవడం ప్రజా ప్రతినిధులు కూడా అంటి అంటున్నట్టుగా వ్యవహరించే వారిని ప్రజలు సమస్యలు పరిష్కరించే విషయంలో పూర్తిస్థాయిలో విఫలం కావడంతో కొంతమంది సహాయంతో దారిని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశాన వాటికకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి రోడ్డును ఆదేశాలు ఇచ్చారని ప్రస్తుతం ప్రజలు ఇబ్బంది చూడలేక తాత్కాలికం గా రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటిక చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మా ణం ఒక బోరును ఏర్పాట్లు చేయాలని ప్రజలు గ్రామస్తులు తరపున కోరుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సారే రామా నాయుడు, మాధవ నాయుడు, కక్కయ్య స్వామి అన్నదాన కమిటీ చైర్మన్ చలపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయ ణ మాదిగ, సిపిఎం మండల కమిటీ సభ్యులు, గండి సునీల్ కుమార్, జనసేన పార్టీ నాయకులు, పురుషోత్తం రెడ్డి, చపాటి, సురేష్ కుమార్ రెడ్డి, పసుపులేటి వెంకటసుబ్బయ్య (ఓ పత్రిక రిపోర్టర్) తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి చేరిన గోవింద స్వాముల పాదయాత్ర

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రి పురం నుంచి తిరుమల చేపట్టిన గోవింద స్వాముల పాదయాత్ర గురువారం నాటికి అన్నమయ్య జిల్లా రాయచోటికి చేరింది. రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని పలువురు గోవింద స్వాము లు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. మార్గమధ్యంలో ఆయా గ్రామాల ప్రజలు గోవింద స్వాములకు స్వాగతం పలుకుతూ అల్పాహారం, భోజన వసతి కల్పించారు. సింహాద్రిపురానికి చెందిన విజయకుమార్ శర్మ కుటుంబ సభ్యులు జయశ్రీ గిరిజ, సుజాత భారతిలకు చిన్నస్వాములకు బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్‌బాటిళ్లు అందజేశారు.

112వ రోజుకు చేరిన చాతుర్మాస దీక్షలు: లింగాల మండలం వెలిదండ్ల

పంచాయతీ పరిధిలోని దేవరకోనలో వెలసిన శ్రీవరదరాజస్వామి ఆలయం లో చేపట్టిన చాతుర్మాస దీక్షలు గురు వారం నాటికి 112వ రోజుకు చేరా యి. 15వ తేదీన కార్తీక పౌర్ణ మి పుర స్కరించుకుని చాతుర్మాస దీక్షలు ముగి యనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అవగాహనతోనే క్యాన్సర్‌కు దూరం

విశాలాంధ్ర-కడప వైవీయూ : క్యాన్సర్ పట్ల అవగాహన ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ కు దూరం కావచ్చని వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కే లలిత, డా. సునీత, మైనార్టీ సెల్ కన్వీనర్ డాక్టర్ రియాజున్నిసా ఆధ్వ ర్యంలో నేషనల్ కేన్సర్ అవేర్నెస్ డే సందర్భంగా " క్యాన్సర్ వ్యాధి అవగాహన ర్యాలీ"ని గురువారం విశ్వ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహిం చారు. పరిపాలన భవనం వద్ద ర్యాలీని రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్.ర ఘునాధ రెడ్డి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ని ఎలా గుర్తిం చాలి, వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోవాలి అవగాహన కల్పిం చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ లలిత, డాక్టర్ సునీత, డా.రియా జున్నిసా ఆధ్వర్యంలో కొనసాగింది. ర్యాలీ విశ్వవిద్యాలయ ప్రధాన పరిపా లన భవనం నుంచి అంతర్గత రహదా రుల ద్వారా కొనసాగింది. ఈ కార్యక్ర మంలో అకాడమిక్ డీన్ ఆచార్య ఏజి దాము, పిఆర్సెల్ సంచాలకులు డాక్టర్ సి సరిత, ఐక్యూఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రమణ్యం శర్మ, డా.సుబోస్ చంద్ర, పాల్గొన్నారు.